చెరువుల పరిరక్షణకు ఆమోదం

- జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో కీలక అంశాలకు సభ్యుల ఆమోదం
- రోడ్లు, అభివృద్ధి పనులకు ఆస్తుల సేకరణకు నిధుల కేటాయింపు

స్టాండిగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కమిషనర్, మేయర్, సభ్యులు

సిటీబ్యూరో, మే 22 (నమస్తే తెలంగాణ): జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం జరిగిన 3వ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పలు కీలక అంశాలను సభ్యులు ఆమోదించారు. 14 అంశాలు, 3 టేబుల్ ఐటమ్‌లకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సయ్యద్ మిన్హాజుద్దీన్, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, డా.ఆయేషా హుమేరా, మహమ్మద్ సలీం, మహాలక్ష్మీ రామన్ గౌడ్, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, సిఎన్.రెడ్డి, ఎండీ బాబా ఫసియుద్దీన్, వి.జగదీశ్వర్ గౌడ్, బూరుగడ్డ పుష్పతో పాటు సీసీపీ శ్రీనివాస్, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, హేమంత్ కేశవ్ పాటిల్, హేమంత్ సహదేవ్ రావు, అపూర్వ్ ,చౌహాన్, రవికిరణ్, వెంకన్న, అడిషనల్ కమిషనర్లు.. స్నేహ శబరిష్, వేణుగోపాల్, యాదగిరి రావు, సెక్రటరీ సత్యనారాయణ, గీతా రాధిక, నళిని పద్మావతి, వేణుగోపాల్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్లు రత్నాకర్, సహదేవ్ రావు, భాస్కర్ రెడ్డి, కోటేశ్వర రావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్ నాయక్, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్ఈలు రోహిణి, మోహన్ రెడ్డి, ఈఈలు రాధిక, మమత, హయాత్ నగర్ ఈఈ తదితరులు పాల్గొన్నారు.

ఆమోదించిన అంశాలు

- దారుసలాం జంక్షన్ నుంచి మలకుంట రోడ్డు (ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్) వరకు ఓహెచ్‌జీకి వెళ్లే రోడ్ల వెడల్పు 30 మీటర్లు ప్రతిపాదించబడిన సవరించిన రోడ్డు అభివృద్ధి ప్రణాళిక – మాస్టర్ ప్లాన్ రోడ్ వెడల్పును 24 మీటర్ల నుంచి 30 మీటర్లకు పెంచడానికి 102 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.
- పురానాపూల్ నుంచి కార్వాన్ సాహు వరకు వయా కమేల ప్రతిపాదిత 18 మీటర్ల నుండి 24 మీటర్ల రోడ్డు అభివృద్ధికి గానూ 278 ఆస్తుల సేకరణ.
- హెచ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా ఎన్ఎఫ్ఎస్ఎల్ జంక్షన్ వద్ద మల్టీ లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణానికిగానూ రహదారి అభివృద్ధికి సుల్తాన్ ఉల్ ఉలూమ్ కాలేజ్ ఆఫ్ లా నుంచి జలగం వెంగళరావు పార్క్ వరకు ప్రతిపాదించబడిన 30 మీటర్ల వెడల్పునకు 34.50 మీటర్లు రోడ్డు ఏర్పాటుకు 6 చోట్ల భూ సేకరణ.
- హెచ్ సిటీ ద్వారా టీవీ 9 జంక్షన్ వద్ద మల్టీ–లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ 24 మీటర్ల వెడల్పు గల 36 మీటర్ల వరకు వెడల్పునకు 38 ఆస్తుల సేకరణ, రెండు విభాగాల మాస్టర్ ప్లాన్ రోడ్డు వెడల్పును పెంచడానికి 30 మీటర్ల నుంచి 36 మీటర్ల వరకు ఫారెక్స్ ఫారెన్ ఎక్సేంజ్ నుంచి సుల్తాన్ ఉల్ ఉలూం లా కాలేజీ వరకు 18 మీటర్ల నుంచి 24 మీటర్లు వరకు టీవీ9 జంక్షన్ నుంచి శ్రీనగర్ కాలనీ వరకు చేపట్టే రోడ్డు వెడల్పునకు కమిటీ ఆమోదం.
- బంజారాహిల్స్ రోడ్ నం.12 ప్లాట్ నంబర్ 16 బీ, నార్త్ వెనుక ఉన్న జీహెచ్ఎంసీ గార్డెన్ నిర్వహణను 2 సంవత్సరాల కాలానికి సీఎస్ఆర్ కింద ఖజానా గ్రూప్–ఇండియాతో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ఎంఓయూ చేసేందుకు కమిటీ ఆమోదం.
- బంజారా హిల్స్ రోడ్ నం.4 ప్రక్కనే ఉన్న పార్క్ అభివృద్ధి, సుందరీకరణ, నిర్వహణను సీఎస్ఆర్ కింద సంవత్సర కాలానికి ఎడిబుల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్‌తో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ఎంఓయూ చేసుకునేందుకు కమిటీ ఆమోదం.
- జీహెచ్ఎంసీ ఉద్యోగుల క్రికెట్ బృందం 2023–24 సంవత్సరానికి గత ఈవీడీఎం డైరెక్టర్ విశ్వజిత్ కంపాటి జీహెచ్ఎంసీ ప్రాతినిధ్యం వహించిన రూ.6,38,509 విలువైన క్రికెట్ స్పోర్ట్స్ మెటీరియల్ కిట్ల సేకరణపై అప్పటి కమిషనర్, జీహెచ్ఎంసీ తీసుకున్న చర్యకు ఆమోదం.
- మాస్టర్ స్పోర్ట్స్ వేర్, సికింద్రాబాద్, జీహెచ్ఎంసీ ఎంప్యానెల్డ్ స్పోర్ట్స్ మెటీరియల్ కాంట్రాక్టర్ ద్వారా కోట్‌లను (నామినేషన్ ఆధారంగా) పిలిచి జీహెచ్ఎంసీ క్రికెట్ జట్టు సభ్యులకు వ్యక్తిగతంగా అప్పగించుటకు కమిటీ ఆమోదం.
- క్రీడల నిర్వహణకు క్రీడా సామగ్రిని సేకరించడానికి రూ.13,22,514/– మొత్తానికి జీహెచ్ఎంసీకి చెందిన 149 కార్పొరేటర్లకు 23 మార్చి నుంచి 25వ తేదీ వరకు కార్పొరేటర్‌లు నిర్వహించిన సపోర్ట్ మీట్ ఎంప్యానెల్డ్ స్పోర్ట్స్ మెటీరియల్ సరఫరాదారు మెస్సర్స్, భారత్ స్పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సప్లై చేయుటకు నోటిఫికేషన్‌కు కమిటీ ఆమోదం.
- జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం తూర్పు ద్వారం వైపు ఉన్న విగ్రహాలను తగిన ప్రదేశాలకు తరలించి సంబంధిత స్థలంలో వాటర్ ఫౌంటెయిన్ నిర్మించడానికి ప్రతిపాదనకు కమిటీ ఆమోదం.
- 11 చెరువుల పరిరక్షణలో భాగంగా రూ.55 లక్షలతో నీరి సంస్థతో ఎంఓయూ కుదుర్చుకునేందుకు కమిటీ ఆమోదించింది. కాగా గడిచిన రెండుసార్లు వాయిదా పడిన ఈ అంశాన్ని ఎట్టకేలకు ఆమోదించడం గమనార్హం.
- ఇందిరాపార్కు స్టీల్ బ్రిడ్జి ఫ్లైఓవర్–1లో అదనపు వ్యయాన్ని తీర్చడానికి గానూ రూ.426 కోట్ల పరిపాలనా అనుమతికి కమిటీ ఆమోదించింది
- నాగోల్ క్రాస్ రోడ్ నుంచి ఆదర్శనగర్ వరకు స్ట్రామ్ వాటర్ బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికిగానూ రూ.275 లక్షలతో పరిపాలన అనుమతికి ఆమోదించారు.
- నాగోల్‌లోని అగర్వాల్ గ్రానైట్స్ నుంచి నాగోల్ క్రాస్‌రోడ్ వరకు రూ.440 లక్షలతో వరద నీటి కాలువ నిర్మాణం
- నాగోల్‌లోని వాటర్ లాగింగ్ పాయింట్ అగర్వాల్ గ్రానైట్స్ ద్వారా మూసీ నుంచి నాగోల్ క్రాస్ రోడ్‌కు రూ.440 లక్షల అంచనాతో స్ట్రామ్ వాటర్ బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికిగానూ పరిపాలన అనుమతికి కమిటీ ఆమోదం.
- ఎల్బీనగర్ సర్కిల్ లింగోజిగూడలోని ప్రియదర్శిని పార్క్ ప్రవేశద్వారం నుంచి శారద థియేటర్ ఎదురుగా రూ.595 లక్షల వ్యయంతో 2 లేన్ల వంతెన నిర్మాణానికి పరిపాలన అనుమతికి కమిటీ ఆమోదం.
- చర్లపల్లిలో డీ మార్ట్ మీదుగా పోచమ్మ కుంట వరకు అక్కడ నుంచి కృష్ణారెడ్డి నగర్ కమాన్ కుషాయిగూడ వరకు రూ.375 లక్షలతో బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి అనుమతి ఇస్తూ కమిటీ ఆమోదం.
- చిన్న చర్లపల్లిలో మోడల్ గ్రేవ్ యార్డ్ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ గ్రేవ్ యార్డ్ నిర్మాణాలను రూ.550 లక్షలతో చేపట్టేందుకు కమిటీ ఆమోదం.
- జీహెచ్ఎంసీకి చెందిన ఆర్‌కే నగర్‌లో ప్లాట్ 38లో గల 400 గజాల భూమిలో సబ్ స్టేషన్ నిర్మాణానికి హబ్సిగూడ సూపరింటెండెంట్ ఇంజనీర్‌కు అలాట్ చేస్తూ కమిటీ ఆమోదం.

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం మెయిన్ గేటు వద్ద ఉన్న విజిలెన్స్ , లైబ్రరీ, ఆసరా కార్యాలయ భవనానికి నాలుగు రోజులుగా మరమ్మతు పనులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం కురిసిన అకాల వర్షానికి ఈ భవనం లోపలికి వరద చేరడంతో కార్యాలయంలోని కంప్యూటర్లు, ఫర్నిచర్ పూర్తిగా తడిసిముద్దయింది. కొన్ని చోట్ల పై పెచ్చులు ఊడి కిందపడ్డాయి.
సిటీబ్యూరో, మే 22 (నమస్తే తెలంగాణ):

బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్‌రెడ్డి

వికారాబాద్, మే 22 : మారుమూల గ్రామాలలో ఉన్న పిల్లలకు బాల్య వివాహాలపై అవగాహన కలిపిస్తూ న్యాయం జరిగేలా చూడాలనే ఉద్దేశ్యంతో బాల అదాలత్ కార్యక్రమాన్ని జిల్లాలో మొట్ట మొదటి సారిగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి అన్నారు. గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లల హక్కుల పరిరక్షణ సమస్యల పరిష్కారానికి బాల అదాలత్ కార్యక్రమం పై బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ , జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షతన సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పిల్లల సమస్యలు , బాల్య వివాహాలను అరికట్టేందుకు పిల్లలకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. జిల్లలో రెవెన్యూ , పోలీస్, విద్యా, ఆరోగ్య, వెల్ఫేర్ అన్ని శాఖల సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. జూన్‌లో బాల అదాలత్ కార్యక్రమం ఉంటుందని, అందుకు అధికారులు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయని, వాటి నివారణకు తదుపరి కార్యాచరణ , బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఇక్కడ సమన్వయంతో ఈ కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. బాలల పరిరక్షణ కమిటీలు బలోపేతం చేయాలని కమిషన్ సూచించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లాలో ఐసీడీఎస్ , బాలల పరిరక్షణ విభాగం సేవల గురించి జిల్లా సంక్షేమ అధికారి జయసుధ పవర్ ప్రజెంటేషన్ ద్వార వివరించారు. జిల్లాలోని అనాధ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు వచ్చేలా చూడాలని కలెక్టర్‌కి కమిషన్ సభ్యులు అపర్ణ కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బొంరాస్ పెట్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేశామని, వైకల్యం గల పిల్లలను గుర్తించి, చికిత్సకు గుర్తించడం జరిగిందని కమిషన్ సభ్యులకు వివరించారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు అపర్ణ, చందన, సరిత, వచన్ కుమార్, వందనగౌడ్, ప్రేమలత అగర్వాల్, అదనపు కలెక్టర్ సుధీర్, సీడబ్ల్యూసీ చైర్మన్ వెంకటేశం, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు , జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, సఖి, భరోసా సిబ్బంది , బీఆర్‌బీ కోఆర్డినేటర్, సీడీపీఓ తదితరులు పాల్గొన్నారు.

జలమండలిలో భాగ్యరెడ్డి వర్మ జయంతి

సిటీబ్యూరో, మే22,(నమస్తే తెలంగాణ): ప్రముఖ సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ జయంతిని గురువారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎండీ అశోక్ రెడ్డి హాజరై భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్లు సుదర్శన్, శ్రీధర్, ఆపరేషన్ డైరెక్టర్–1 అమరేందర్ రెడ్డి, పర్సనల్ డైరెక్టర్ అబ్దుల్ ఖాదర్, సీజీఎం, జీఎంలు,అధికారులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ కార్యాలయంలో..

అణగారిన వర్గాల అభ్యున్నతికి భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషి ఎనలేనిదని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ అన్నారు. భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.జోనల్ కమిషనర్ హేమంత్ సహదేవ్ రావు, అడిషనల్ కమిషనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భాగ్యరెడ్డి వర్మ స్మారక జీవిత సాఫల్య పురస్కారం అందుకుంటున్న రచయిత సంఘిశెట్టి

సాహిత్య అకాడమీ కార్యాలయంలో..

రవీంద్ర భారతి, మే 22: తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అకాడమీ సిబ్బందితోపాటు సాహితీ వేత్తలు పాల్గొని నివాళులర్పించారు.

భాగ్యరెడ్డి వర్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

దళితుల అభ్యున్నతికి భాగ్యరెడ్డి

వికారాబాద్, మే 22 : దళిత మహిళలు, విద్యార్థుల అభ్యున్నతికి భాగ్యరెడ్డి వర్మ విశేషంగా కృషి చేశారని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశం హాల్లో సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్‌లతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, దళిత మహిళల విద్యార్జన కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 1906–1933 మధ్య హైదరాబాద్ సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని ఆయన సేవలను కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, డీఆర్‌డీఓ శ్రీనివాస్, ఆర్‌డీఓ వాసుచంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ చైర్మన్ నందిని సిధారెడ్డి

ఇక్కడి సంస్కృతికి అందాల పోటీలు విరుద్ధం

తెలంగాణ ప్రతిష్టను దిగజార్చారు

రవీంద్ర భారతి మే 22 తెలంగాణ రాష్ట్రంలో అందాల సుందరిల పోటీలు నిర్వహించి తెలంగాణ ప్రతిష్టను దిగజార్చారని తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ చైర్మన్ నందిని సిధారెడ్డి విమర్శించారు. అందాల పోటీలను వ్యతిరేకిస్తూ మంజీరా రచయితల సంఘం ఆధ్వర్యంలో గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సదస్సులో వక్తలుగా నందిని సిధారెడ్డి, రచయిత్రి విమల, మంజీరా రచయితల సంఘం అధ్యక్షుడు రంగాచారి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అందాల పోటీలు నిర్వహించడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ అంటే ఉద్యమాలకు, విప్లవాలకు పేరుగాంచిందని, 1996లో అందాల పోటీలను నిరసిస్తూ మంజీరా రచయితల సంఘం నిరసనలు చేపట్టిందన్నారు. అందాల పోటీలు కార్పొరేట్ సంస్థల వ్యాపారం కోసమేనని ఆయన చెప్పారు. రైతులు పండించిన ధాన్యం కొనమని చెప్పినా పట్టించుకోని పాలకులు అందాల పోటీలను ఎలా నిర్వహిస్తారని నందిని సిధారెడ్డి ప్రశ్నించారు. మహిళలపై దేశవ్యాప్తంగా రోజురోజుకు లైంగిక దాడులు అరాచకాలు జరుగుతుంటే నిరోధించలేని ప్రభుత్వాలు అందాల పోటీలను ప్రోత్సహించడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్లు తెరిచి రైతులు పడుతున్న బాధలను వారి సమస్యలను, స్త్రీలపై జరుగుతున్న లైంగిక దాడులు, అరాచకాలను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్ట్ విరాహత్ అలీ, దేవి ప్రసాద్ పాల్గొన్నారు.

28న మోతీనగర్ ఎన్నికలు

సిటీ బ్యూరో, మే 22 (నమస్తే తెలంగాణ): మోతీనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఎన్నికలు ఈనెల 28న నిర్వహించనున్నట్లు సొసైటీ తెలిపింది. ఈమేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. సొసైటీలోని మొత్తం 9 స్థానాలకు 28 నామినేషన్లు వచ్చాయని తెలిపారు.

హెచ్‌సీయూలో బయో డైవర్సిటీ డే

సిటీ బ్యూరో, మే 22 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని బయోడైవర్సిటీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ జీవవైవిధ్య దినోత్సవం(బయో డైవర్సిటీ డే) నిర్వహించారు. ఈమేరకు యూనివర్సిటీలోని జీవవైవిధ్యాన్ని రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్లాంట్ సైన్స్ ప్రొఫెసర్లు, పీహెచ్‌డీ స్కాలర్స్ అన్నారు. హెచ్‌సీయూ పరిధిలోని భూముల్లో నగరానికి ఆక్సిజన్ అందించే అరుదైన వృక్షజాతులు ఉన్నాయని.. వాటిని తర్వాతి తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.

తెలంగాణ విద్యార్థులకు అన్యాయం

- సైనిక్ స్కూల్‌లో అడ్మిషన్లపై ఏపీ సర్కార్ కొర్రీలు
- తెలంగాణ విద్యార్థులను నాన్ లోకల్‌గా పరిగణిస్తామని వెల్లడి
- ప్రశ్నార్థకంగా 20వేల మంది విద్యార్థుల భవితవ్యం
- క్రాంతి కీన్ ఫౌండేషన్ సహాయ కార్యదర్శి కల్యాణి

ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

ఖైరతాబాద్, మే 22: సైనిక్ స్కూల్‌లో ప్రవేశాల కోసం పరీక్షలు రాసిన తెలంగాణ విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతోందని క్రాంతి కీన్ ఫౌండేషన్ సహాయ కార్యదర్శి కల్యాణి తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో జరిగే సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలను అన్ని రాష్ట్రాల నుంచి విద్యార్థులు రాస్తారన్నారు. ఈ ఏడాది కూడా తెలంగాణకు చెందిన విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్‌లోని కోరుకొండ, కలికిరి సైనిక్ స్కూల్ ద్వారా పరీక్షలు రాశారన్నారు. ఏప్రిల్‌లో హైదరాబాద్, కరీంనగర్ తదితర జిల్లాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ప్రవేశ పరీక్షలు జరిగాయన్నారు. అదేనెల చివరాఖరులో కోరుకొండ సైనిక్ స్కూల్ వెబ్‌సైట్‌లో యాజమాన్యం వేసిన పోస్టులు విద్యార్థులకు తీరని బాధను కలిగించిందన్నారు. అందులో తెలంగాణకు చెందిన పిల్లలను స్థానికులుగా గుర్తించమని, స్థానికేతరుల కేటగిరిలోకి వస్తారని పేర్కొన్నారన్నారు. దీంతో పరీక్షలు రాసిన తెలంగాణకు చెందిన దాదాపు 20వేల మంది విద్యార్థుల భవిత ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఇక్కడ ఒక ప్రత్యేక సైనిక్ స్కూల్ లేని కారణంగా ఈ సంవత్సరం రాసిన విద్యార్థులకు లోకల్ కోటాలో అవకాశం కల్పిస్తే వారి భవిత నిలబడుతుందన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలి..

ఇప్పటికే కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి, తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ను కలిసి ఈ విషయమై వినతి పత్రాలు సమర్పించామన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా చొరవ తీసుకొని ఇక్కడ సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. బాధిత విద్యార్థి తండ్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. నా బిడ్డను సైనిక్ స్కూల్‌లో చేర్పించాలన్న ఉద్దేశ్యంతో కోచింగ్ కూడా ఇప్పించానని, స్థానికేతరులుగా ప్రకటించడం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఫౌండేషన్ లీగల్ సెల్ ప్రతినిధి జాకబ్ మాట్లాడుతూ.. ఎంట్రన్స్ పరీక్షలు అయిన తర్వాత స్థానిక అంశంలో నోటిఫికేషన్ విడుదల చేశారని, తద్వారా 20వేల మంది విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతున్నారన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పిల్లలతో పోటీ ఉండటం వల్ల తెలంగాణ వారికి 98శాతం మార్కులు వచ్చినా ఫలితం ఉండదన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఈ ప్రాంతంలోని విద్యార్థులు ఆ పాఠశాలలపైనే ఆధారపడి ఉన్నారన్నారు. ఈ ఏడాది పరీక్షలు రాసిన విద్యార్థులకు లోకల్ కేటగిరిలోనే ప్రవేశాలు ఇవ్వాలన్నారు. ఇక్కడి విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కనీసం మూడు సైనిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలన్నారు.

హెల్త్‌కవచ్ యాప్ ఆవిష్కరణ

యాప్‌ను ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాసన కొణిదెల తదితరులు

అమీర్‌పేట్, మే 22: ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో "లెగసీ, లీడర్‌షిప్ & పర్పస్ (వారసత్వం, నాయకత్వం మరియు ప్రయోజనం) – ది న్యూ ఏజ్ ఆఫ్ వెల్‌నెస్ (నవతరం సంపూర్ణ ఆరోగ్యం) " అనే శీర్షికతో గురువారం బేగంపేట్ లోని ఐటీసీ కాకతీయలో ఇంటరాక్టివ్ సెషన్ జరిగింది. ప్రసిద్ధ ఆరోగ్య రంగ పారిశ్రామికవేత్త, అపోలో ఫౌండేషన్ వైస్ చైర్‌పర్సన్ ఉపాసనా కామినేని కొణిదెల ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎఫ్ఎల్ఓ హైదరాబాద్ చైర్‌పర్సన్ శ్రీమతి ప్రతిభా కుందాతో కొనసాగిన సంభాషణలో ఉపాసన తన వ్యక్తిగత ప్రయాణం, వృత్తిపరమైన అనుభవాలను పంచుకున్నారు. జమ్ము కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అటవీ సిబ్బందికి అపోలో హాస్పిటల్స్ , wwf –ఇండియా కలిసి ఉచిత వైద్యం, పునరావాస సేవలు అందిస్తున్నాయని ఉపాసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు ఎదుర్కొంటున్న చట్టసంబంధ, ఆర్థిక, మానసిక ఆరోగ్య, సైబర్ భద్రత సమస్యలకు పరిష్కారాన్ని అందించే ప్రత్యేక ప్లాట్‌ఫారమ్ ఎఫ్ఎల్ఓ 'హెల్త్ కవచ్'ను ఉపాసన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 250 మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు.

కార్మిక కోడ్‌లను ఉపసంహరించుకోవాలి

- తెలంగాణ మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్
- ఫ్రాంకో ఇండియా కార్యాలయం ఎదుట ఆందోళన

నిరసన తెలుపుతున్న సీఐటీయూ, కార్మిక నేతలు

ఉప్పల్, మే 22: దేశవ్యాప్తంగా కార్మికులపై జరుగుతున్న అక్రమ ట్రాన్స్ఫర్లు, వేతనాల ఆలస్యం, టార్గెట్ల పేరుతో వేధింపులు వంటి అన్యాయాలకు వ్యతిరేకంగా మే 21, 22 తేదీల్లో చేపట్టిన నిరసన కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని తెలంగాణ మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి భానుకిరణ్ అన్నారు. దేశవ్యాప్త మెడికల్ రిప్రజెంటేటివ్స్, సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ సమ్మెలో భాగంగా గురువారం మల్లాపూర్‌లోని ఫ్రాంకోఇండియా ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సతీష్ అధ్యక్షత వహించగా, తెలంగాణ మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి భానుకిరణ్ మాట్లాడుతూ.. ఇది కేవలం ఆరంభమని, భవిష్యత్తులో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్మిక కోడ్‌లను ఉపసంహరించుకోవాలన్నారు.

కార్మిక యూనియన్ల పాత్ర కీలకం

ధర్నాను ఉద్దేశించి మేడ్చల్ జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు పి.గణేశ్ మాట్లాడుతూ.. కార్మిక యూనియన్లు చాలా కీలకమని, హక్కులను కాపాడే సాధనంగా అవి నిలుస్తాయని అన్నారు. కేంద్రం తీసుకువచ్చిన నూతన కార్మిక కోడ్‌ల వల్ల కార్మికుల హక్కులు తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వాటిని ఉపసంహరించుకోవాలన్నారు. కార్మిక నిర్ణయాలకు వ్యతిరేకంగా కేంద్రం తీసుకువస్తున్న నూతన కోడ్‌లకు వ్యతిరేకంగా అన్ని రంగాల కార్మికులు జూలై 9వ తేదీన నిర్వహించనున్న అఖిలభారత సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీ ప్రభాకర్, దుర్గాప్రసాద్, జగదీశ్వర్ చారి, సాయిరాం, రాజకుమార్, విజయ్, ప్రసాద్ తదితరులు పాల్గొ